ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట



## జనగామ సిఐ ఔదార్యం

### సకాలంలో విద్యార్థినిని పరీక్ష కేంద్రానికి చేర్చిన వైనం



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ సిఐ దామోదర్‌రెడ్డి తన హౌధ్ధార్యాన్ని చాటుకున్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్ష వ్రాసే విద్యార్థి పొరపాటుగా మరో సెంటర్‌కు వెళ్లి ఇబ్బంది పడుతుండగా గుర్తించి వెంటనే తన వాహనంలో సరియైన కేంద్రానికి తరలించి సమాయానికి చేర్చారు. ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రారంభం అయ్యాయి. ఓ విద్యార్థి పరీక్ష కేంద్రం సోషల్ వెల్ఫేర్ స్కూల్ కాగా తాను బస్సు దిగి బస్టాండ్ పక్కన ఉన్న ప్రిస్టన్ కళాశాల సెంటర్‌కు వచ్చింది. హాల్‌టిక్కెట్ నెంబర్‌తో హాల్ వెతుక్కుంటున్న ఆ విద్యార్థి చివరకు తన సెంటర్ ఇది కాదని గుర్తించి ఎలా వెళ్లాలో అర్థం కాకా తచ్చాడుతుంది. ఇదే సమయంలో ఆ విద్యార్థి ఇబ్బందిని గుర్తించిన సిఐ వెంటనే తన వాహనంలో సోషల్ వెల్ఫేర్‌కు పరీక్ష సమాయానికి తీసుకెళ్లారు. దీనితో ఆ విద్యార్థి పరీక్షకు హాజరై పరీక్ష వ్రాసింది. సిఐ చేసిన పనిని అధికారులు, నెటీజన్లు, విద్యార్థులు, ప్రజలు మెచ్చుచున్నారు.

# అన్నదాత కన్నీళ్లు



**దేవాదుల నుండి నీటిని పంపింగ్ చేసి పంటల్ని కాపాడాలి : సిహెచ్ రాజారెడ్డి**

దేవాదుల ద్వారా నీటిని పంపింగ్ చేసి రైతులు వేసిన పంటల్ని కాపాడాలని సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శి, మాజీ ఎంఎల్‌ఎ సిహెచ్ రాజారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. అధికారులు ముందుగా మేల్కొంటే నష్టం జరిగే అవకాశం ఉండేది కాదన్నారు. జనవరి మాసంలోనే రిజర్వాయర్లు, చెరువులు నింపాల్సి ఉండేదన్నారు. ఇప్పుడు అందరికి నీరు అవసరం కావడంతో వస్తున్న నీరు రిజర్వాయర్లకు చేరకముందే మాయం అవుతుందన్నారు. ప్రధానంగా జనగామ రిజర్వాయర్ల నింపే విధంగా అధికారులు చర్యలు చేపడితే నష్టాన్ని నివారించే అవకాశం ఉంటుందన్నారు.

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి

జనగామలో మరోసారి కరువులు ఛాయలు కనిపిస్తున్నాయి. రైతులు వేసిన పంట పొలాలు ఎండిపోతున్నాయి. ఇప్పటికే 20వేల ఎకరాలకు పైగా వరి పంట ఎండిపోగా మరో వారం, పది రోజుల్లో 50వేల ఎకరాలకు చేరే ప్రమాదం ఉంది. యాసంగికి గోదావరి జలాలపైనే ఆశపడి సాగు చేసే రైతుల ఆశలు అడియాశలయ్యాయి. దేవాదుల ద్వారా నీరు అందడం లేదు. దీనితో రైతులు వేసిన వరి పొలాలు పశువులు, గొర్రెలకు మేతగా మారాయి. ఈ విఫత్తు నుండి కాపాడాలని రైతులు వేడుకుంటుండగా రాజకీయ పార్టీలు, రైతు సంఘాల నాయకులు రోజుకో పల్లె తిరుగుతూ రైతుల గోడు ఆలపించాలని ప్రభుత్వం, అధికారులను వేడుకుంటున్నారు. జనగామ జిల్లా ఒకప్పుడు కరువుకు నిలయం. దేవాదుల పుణ్యమా అని ఇప్పుడు కోనసీమను తలపించే విధంగా పచ్చని పైర్లు. ప్రతి ఏటా యాసంగిలో సుమారు లక్షా 50వేల ఎకరాల నుండి 2లక్షల ఎకరాల వరకు వరి సాగు చేస్తున్నారు. ఈ ఏడాది యాసంగిలో 1.72లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తుండగా 12వేల 534 ఎకరాల్లో మొక్కజొన్న, 2580 ఎకరాల్లో పొగాకు, 1100 ఎకరాల్లో వేరుశనగ, మరో 2వేల ఎకరాల్లో ఇతర పంటలు సాగు చేస్తున్నారు. లక్షా 72వేల ఎకరాల్లో వరి సాగు చేస్తుండగా ఇప్పుడు పూర్తిగా పొట్టదశలో ఉంది. కొన్ని చోట్ల కంకులు వేస్తుంది. మరో నెల రోజులు నీరు అందితే రైతులు బయటపడే అవకాశం ఉండేది.

ఇప్పటికే 20వేల ఎకరాలకు పైగా పంట పొలాలు ఎండిపోయాయి. ఎండిన పంట పశువులు, గొర్రెలకు మేతగా మారింది. ఇప్పటికే భారీ స్థాయిలో నష్టం వాటిల్లగా దేవాదుల ద్వారా గోదావరి జలాలు అందకుంటే మరో వారం రోజుల్లో 50వేల ఎకరాలకు పైగా ఎండిపోయే ప్రమాదం ఉంది. దీనితో రైతులు ఆశలు జాలించుకుంటున్నారు. అయితే రైతులు, రాజకీయ పార్టీలు, రైతు సంఘాల ఆందోళనతో అధికారులు స్పందించారు. దేవాదుల నుండి గండిరామారం,

**పశువులు, గొర్రెలకు మేతగా వరి పొలాలు**

బొమ్మకూరు రిజర్వాయర్లకు నీరు చేరుకుంటుంది. అక్కడి నుండి మిగతా రిజర్వాయర్లు, చెరువులకు చేరితే కొంత మేరకైనా పంటల్ని కాపాడే అవకాశం ఉంటుంది.



**20వేల ఎకరాల్లో ఎండిన వరి పంట**

జనగామ జిల్లాలో సుమారు 20వేల ఎకరాల్లో వరి పంట ఎండిపోయింది. జనగామ బచ్చన్నపేట, నర్మెట, తరిగొప్పుల, లింగాలఘనపురం, పాలకుర్తిలో అధికంగా పంటలు ఎండిపోతున్నాయి. నర్మెట గ్రామానికి చెందిన ముద్దం గట్టయ్య తనకున్న ఐదున్నర ఎకరాల్లో వరి సాగు చేస్తుండగా రెండున్నర ఎకరాలు ఎండిపోయింది. 2.30లక్షల వరకు పెట్టుబడి పెట్టగా మిగిలిన మూడు ఎకరాలు కూడా చేతికి వస్తుందన్న నమ్మకం లేదు. బచ్కన్నపేట మండలానికి చెందిన ఐలమ్మ నాలుగు ఎకరాల్లో వరి సాగు చేస్తుండగా ఎకరం నర ఎండిపోయింది. రెండు బోర్లు ఉన్నా నీటి శాతం తగ్గడంతో ఆ మహిళా రైతు బోరుమంటుంది. తరిగొప్పుల మండలానికి చెందిన బాలమల్లు మూడు ఎకరాల్లో వరి సాగు చేస్తుండగా

తరువాయి 2లో



### నేటి నుంచి కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి

# బ్రహ్మోత్సవాలు



2 లో

- 10న లక్ష్మీనర్సింహ స్వామివారి కల్యాణం
- 14న జాతరలో బండ్లు తిరుగుట
- 20న ముగియనున్న ఉత్సవాలు

**గీసుకొండ మండలంలోని ప్రసిద్ధి చెందిన కొమ్మాల లక్ష్మీనర్సింమస్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభమై 20 వరకు అంగరంగ వైభవంగా జరుగుతాయి. వరంగల్ ఉమ్మడి జిల్లాలోనే ప్రత్యేకత సంతరించుకున్న స్వామివారి బ్రహ్మత్సవాలు గురువారం ఉదయం 8 గటలకు అధ్యయనోత్సవంతో ప్రారంభం కానున్నాయి.**



# పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

### పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

**ప్రజాపక్షం/హనుమకొండ:** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కాగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వడ్డేపల్లి లోని ఎస్సార్ జూనియర్ కళాశాల, నారాయణ జూనియర్ కళాశాలల్లోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ రెండు కేంద్రాలలో పరీక్ష జరుగుతున్న తీరును

తరువాయి 2లో

# ఉప్పల్ గ్రామాభివృద్ధే లక్ష్యం

## 30 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/ కమలాపూర్:** కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామానికి కేంద్ర ప్రభుత్వం 30 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయడంతో గ్రామ అభివృద్ధిలో మరో ముందడుగు పడింది. పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కృషితో ఈ నిధులు కేటాయించబడ్డాయి. మంగళవారం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ ఘనంగా నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని, నరేంద్ర మోడీ హయంలో గ్రామాల అభివృద్ధి పై దృష్టి పెట్టి భారీ నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. అలాగే బండి సంజయ్ కుమార్ మండల అభివృద్ధికి మొత్తం 1.17 కోట్లు కేటాయించడం హర్షణీయమని, ఈ నిధులతో మరిన్ని అభివృద్ధి పనులు జరగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు తోట సురేష్, చిట్టి సుందరయ్య, మెడిపల్లి రాజు, బండి సంపత్, బండారి సుధాకర్, దండవీని శ్రీనివాస్, లచ్చన్న, పిట్టల సతీష్, బిఆర్ఎస్ నేతలు కూడా హజరై అభివృద్ధికి మద్ధతు తెలిపారు. మాజీ జడ్పిటిసి మారెపల్లి నవీన్, మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్ రావు, ఎర్రబెల్లి సంపత్ రావు, ర్యాకం మొండయ్య, రాజమౌళి తదితరులు అభివృద్ధి ప్రాధన్యతను గ్రామాభివృద్ధి పార్టీలకు అతీతం అని, అందరూ కలిసి ముందుకు వెళ్ళాలని వారు వ్యాఖ్యానించారు. దీంతో గ్రామస్థులు గ్రామ అభివృద్ధికి తోడ్పడుతున్న నాయకుల సమిష్టి కృషి చూసి అభినందిస్తున్నారు.

## పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

అదనపు కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్ల వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ కు సంబంధించిన అంశాలపై అదనపు కలెక్టర్ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

**ఇంటర్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన సిపి**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేటి నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా వరంగల్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల్లో పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు తీసుకున్న చర్యలపై పోలీసు కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షలు జరిగే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీస్ కమిషనర్ స్థానిక ఇన్స్పెక్టర్లకు పలు సూచనలు చేశారు.

## పద్మశాలీ మహసభ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ కమలాపూర్:** ఈనెల 9న హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న అఖిల భారత పద్మశాలి మహాసభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం చేనేత కార్మికులకు, పద్మశాలి కులస్థులకు పిలుపునిచ్చారు. బుధవారం హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం జిల్లా, రాష్ట్ర నాయకులు కార్మికులకు మహాసభల కరపత్రాలు పంపిణీ చేసి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు కార్మికులు సభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్, అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పోరండ్ల కృష్ణ ప్రసాద్, మండల అధ్యక్షులు బొప్ప శివ శంకర్, మండల కోశాధికారి వెల్ధి కుమార్, జిల్లా మీడియా కో ఆర్డినేటర్ పులికంటి రాజేందర్, ఉపాధ్యక్షులు వెంగళ వేణుగోపాల్, మెందు రమేష్, దాసి శంకరయ్య, ఆడెపు శ్రీకాంత్, నాసని రాజు, ఆడెపు విజయ, బైరి సహదేవ్, పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.



## సిరిని సన్మానించిన పద్మశాలీలు



**ప్రజాపక్షం/ కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంలోని కమలాపూర్ కమ్యూనిటి హాల్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సిఏ పరీక్షల్లో ఆల్ ఇండియా 35వ ర్యాంకు సాధించిన పద్మశాలి ముద్దుబిడ్డ చేరాల సిరి సహస్రను పద్మశాలి కుల పెద్దలు, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్, అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పోరండ్ల కృష్ణ ప్రసాద్, మండల అధ్యక్షులు బొప్ప శివ శంకర్, మండల కోశాధికారి వెల్ధి కుమార్, జిల్లా మీడియా కో ఆర్డినేటర్ పులికంటి రాజేందర్, ఉపాధ్యక్షులు వెంగళ వేణుగోపాల్, మెందు రమేష్, దాసి శంకరయ్య, ఆడెపు శ్రీకాంత్, నాసని రాజు, ఆడెపు విజయ, బైరి సహదేవ్, పద్మశాలి కుల బాంధవులు పాల్గొని సిరి సహస్రను శాలువాతో సన్మానించి అభినందించారు.

## పేద విద్యార్థికి కేంద్ర సహాయ మంత్రి బండి చేయూత

**ప్రజాపక్షం/ కమలాపూర్:** టకమలాపూర్ మండలం భీంపల్లి గ్రామానికి చెందిన ఎలుగం రాజు తన కుమార్తె భార్గవి చిన్నతనం నుండి చదువులో అత్యంత ప్రతిభను కనపరిచి మోడల్ స్కూల్‌లో అత్యధిక మార్కులతో బాసర త్రిబుల్ ఐటిలో ఫ్రీ సీటును పొందిన భార్గవి మెకానికల్ ఇంజనీర్ పూర్తి చేసింది. ఈనెల 2వ తేదిన గేట్ పరీక్ష రాయాల్సి ఉండగా అనుకోకుండా రోడ్డు ప్రమాదం జరిగి కాలు విరిగిన సందర్భంలో ఆపరేషన్ చేసి రాడ్ వేయడం జరగడంతో పరీక్ష రాయలేకపోయింది. తన ఉన్నత చదువులకు కోచింగ్ ఆన్‌లైన్ ద్వారా నేర్చుకోవాలని పట్టుదలతో ఉన్న భార్గవి కి బిజెపి భీంపల్లి నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ తో కలిసి భార్గవి పరిస్థితి ని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్ళడంతో మానవతా దృక్పంథంతో స్పందించిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెంటనే భార్గవికి లాప్‌టాప్ అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు బండి సంజయ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్, మండల నాయకులు భూపతి ప్రవీణ్, భీంపల్లి బూత్ అధ్యక్షులు వాసాల సత్తయ్య, సలుగూరి శ్రీనివాస్, కుర్మిండ్ల సంతోష్, ఎగ్గొజు శ్రీనివాస్, ఆకినపల్లి రవీందర్, చింతల రంజీత్, ఎలుగం సారయ్యలు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైనాయి. మండల కేంద్రంలోని నెక్కొండ తండ ప్రాంతంలో ఉన్న మోడల్ పాఠశాల, అలాగే ఎంపీడీవో కార్యాలయం దగ్గర ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ఈ రెండు సెంటర్లలో ఇంటర్మీడియట్ పరీక్షలు విద్యార్థులు రాయనున్నారు. ఈనెల 5 నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం 6 నుండి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.



## అన్నదాత కన్నీళ్లు

(మొదటి పేజీ తరువాయి)

భూగర్భ జలాలు తగ్గి ఉన్న ఒక్కబోరు ఎండిపోవడంతో ఆ రైతుకు ఏం చేయాలో పాలుపోవడం లేదు. జనగామ మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన గుత్తి రాములు 10 ఎకరాల్లో వరి సాగు చేస్తుండగా నాలుగు ఎకరాలకు పైగా ఎండిపోయింది. గానుగుపహాడ్ గ్రామానికి చెందిన నిమ్మల భాస్కర్ ఐదు ఎకరాల్లో సాగు చేస్తుండగా రెండు ఎకరాలకు పైగా ఎండిపోయింది. ఇలా ఊరూరా రైతుల పంట పొలాలు ఎండిపోతున్నాయి.

### జనగామకు దేవాదులనే దిక్కు

జనగామకు దేవాదుల ప్రాజెక్టు మాత్రమే దిక్కు. ఎక్కడా లేని విధంగా జనగామ జిల్లాలో 7 రిజర్వాయర్లు ఉన్నాయి. దేవాదుల ద్వారా ఈ రిజర్వాయర్లను గోదావరి జాలాలతో నింపడంతో పాటు చెరువులు నింపాలి. అలా అయితే భూగర్భ జలాలు పడిపోకుండా ఉండడంతో పాటు చెరువుల కింది పంటలకు సైతం కాలువుల ద్వారా నీరు అందే అవకాశం ఉంటుంది. జిల్లాలో స్టేషన్‌ఘనపూర్ రిజర్వాయర్ సామర్థ్యం 1.570 క్యూబిక్ మీటర్లు. ఈ రిజర్వాయర్‌లో ప్రస్తుతం 38 శాతం నీరు మాత్రమే ఉంది. ఇలా ఉండాల్సిన నీటి శాతానికంటే తక్కువ శాతం నీరు రిజర్వాయర్లలో ఉంది. బొమ్మకూర్‌లో 54 శాతం, గండిరామారంలో 60 శాతం, చిటకోడూరులో 65 శాతం, అశ్వరావుపల్లిలో 39 శాతం, కన్నెబోయినగూడెంలో 9 శాతం, నవాటుపేటలో 28 శాతం నీటి నిల్వ మాత్రమే ఉంది. గత రెండు రోజుల క్రితమే గండిరామారం నుండి పంపింగ్ మొదలైంది.

### నీటి పంపింగ్ మొదలైంది : మంగిలాల్ ఇఇ

దేవాదుల నుండి నీటి పంపింగ్ మొదలైందని నీటిపారుదల శాఖ ఈఈ మంగిలాల్ తెలిపారు. బొమ్మకూర్, గండిరామారం రిజర్వాయర్లకు చేరుతుందన్నారు. రైతులు అధైర్యపడాల్సిన పనిలేదని, త్వరలోనే నీరు చేరుతుందన్నారు. వేసవి ఎండల తీవ్రత మూలంగా భూగర్భ జలాలు భారీగా పడిపోయాయన్నారు. గతేడాది ఫిబ్రవరిలో 7.33 మీటర్ల లోతులో భూగర్భ జలాలు పడిపోతే ఈ ఏడాది జనవరిలోనే 7.15 మీటర్లకు పడిపోయాయన్నారు. ప్రస్తుతం తొమ్మిది నుండి పది మీటర్ల లోతులో నీటిమట్టం ఉందని, ఇంకా పడిపోయే ప్రమాదం ఉందన్నారు.

## నేటి నుంచి కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు

**ప్రజాపక్షం/గీసుకొండ:** గీసుకొండ మండలంలోని ప్రసిద్ధి చెందిన కొమ్మాల లక్ష్మీనర్సింమస్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభమై 20 వరకు అంగరంగ వైభవంగా జరుగుతాయి. వరంగల్ ఉమ్మడి జిల్లాలోనే ప్రత్యేకత సంతరించుకున్న స్వామివారి బ్రహ్మత్సవాలు గురువారం ఉదయం 8 గటలకు అధ్యయనోత్సవంతో ప్రారంభం కానున్నాయి. 7న ఉదయం 5 గంటలకు సుప్రభాతం, బిందె తీర్థం పూజలు, 8న నిత్యనిధి, పరమపదోత్సవం, 9న ఉదయం 10 గంటలకు సూత్తందాది, శాత్తుమర, అంకురారోహణం, రక్షాబంధనం, దీక్షా వస్త్రాధారణ, అగ్ని ప్రతిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు,వ వంశ పారంపర్య ధర్మకర్త చక్రవర్తుల శ్రీనివాసచారి తెలిపారు. 10న రాత్రి భూదేవి, నీలాదేవితో స్వామివారి కల్యాణం జరుగనుంది. ఈ సందర్భంగా ఎదుర్కోళ్లు, అశ్వవాహన సేవ ఉంటాయన్నారు. 11 నుంచి 13 వరకు పలు పూజా కార్యక్రమాల అనంతరం 14న హోలీ పండుగ నుంచి జాతర ప్రారంభమవుతుందన్నారు. 18న స్వామివారి రథోత్సవం ఉంటుందన్నారు. అమ్మవార్లతో పాటు స్వామివారిని గుట్ట దిగువకు తీసుకొచ్చి ప్రత్యేక పూజల అనంతరం వారిని రథంపై కూర్చుండబెట్టి గుట్ట చుట్టూ తిప్పే కార్యక్రమం ఉంటుందన్నారు. 19న స్వామివారిని విశ్వనాథపురానికి తీసుకెళ్లి పారువేట, శ్రీపుష్పయాగం, నాగవెల్లి నిర్వహిస్తామన్నారు. 20న స్వామివారి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని, జాతర ఉగాది పర్వదినం వరకు కొనసాగుతుందన్నారు. కొమ్మాల జాతర కొన్ని వందల ఏళ్ల క్రితం ఓ రైతు మొక్కజొన్న పంటను కోస్తూ అలసిపోయి చెట్టు నీడన కూర్చుంటాడు.

ఆ సమయంలో అక్కడికి వచ్చిన ఓ బాలుడు పంట చేనును తాను కోసిపెడతానని తనకు కొడవలి తాగడానికి దూప బుడ్డి కావాలని చెబుతాడు. ఆ రైతు బాలుడికి కొడవలి ఇచ్చి దూప బుడ్డి కోసం వెళ్లి తిరిగి వచ్చేసరికి చేను మొత్తం కోసం ఉండటం.. బాలుడు కనిపించకపోవడంతో ఆశ్చర్యపోతాడు. దీంతో అదే రోజు రాత్రి ఆ రైతు కలలోకి ఆ బాలుడు వచ్చి తాను నరసింహస్వామిని ఇక్కడ గుట్టపై వెలుస్తానని ఆలయాన్ని కట్టించాలని కోరతాడు. ఈ విధంగా ఆలయ నిర్మాణం జరిగిందని స్థానికులు చెబుతారు. 50 అడుగుల ఎత్తులో ఉన్న గుట్టపై గల రాతి గుహలో స్వామివారు వెలియగా దాదాపు 700 ఏళ్ల నుంచి కొమ్మాల జాతర కొనసాగుతుందన్నారు.

# విద్యాసంవత్సరం ప్రారంభంలోనే రెండు జతల ఏకరూప దుస్తులు

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభంలోనే రెండు జతల ఏకరూప దుస్తులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సంబందిత అధికారులు, ఏపిఎంలతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలు ప్రారంభం కావడానికి ముందే ఏకరూప దుస్తులు పాఠశాలలకు చేరుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఏకరూప దుస్తుల తయారికి సంబందించి ప్రగతి నివేదికను రోజు వారిగా సమర్పించాలని ఆదేశించారు. దర్జీలకు శిక్షణ కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గత విద్యాసంవత్సరం 10 శాఖలకు చెందిన 39వేల 679 మందికి రెండు జతల ఏకరూప దుస్తుల కోసం 62లక్షల 51వేల 260 రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఈ సమీక్షలో డీఆర్‌డిఏ వసంత, చాకలి ఐలమ్మ జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి, డీడబ్ల్యూ ఫ్లోరెన్స్, ఎస్సీ సంక్షేమ అధికారి విక్రమ్, బిసి సంక్షేమ శాఖ అధికారి రవీందర్, ఏపిఎంలు పాల్గొన్నారు.



**ఇంటర్మీడియట్ పరీక్షల సరళి పరిశీలించిన కలెక్టర్**

బుధవారం నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కాగా పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులోని ప్రభుత్వ బాలికల పాఠశాల, కళాశాలను కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ సందర్శించారు. పరీక్షల నిర్వాహణ తీరును నిశితంగా పరిశీలించారు. విఇద్యార్థుల హాజరు, సిసి కెమెరాలు, పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, వసతి, మెడికల్ క్యాంప్‌లపై ఆరా తీశారు. సరిపడా ఔషదాలు ఉన్నాయా..లేవా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థిని క్షుణంగా తనిఖీ చేసిన తరువాతనే పరీక్ష కేంద్రంలోని అనుమతి ఇవ్వాలన్నారు. ఈ తనిఖీలో ఇంటర్మీడియట్ అధికారి జితేందర్‌రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు. 4481 మంది పరీక్షలు వ్రాయాల్సి ఉండగా 4వేల 278 మంది పరీక్షలు వ్రాశారు. 205 మంది గైర్హాజర్ అయ్యారు.

**ఈవిఎం గోదాంల పరిశీలన**

బారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో గల ఈవిఎంలను కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ సందర్శించి పరిశీలించారు. భద్రతా పుస్తకం, సిసి కెమెరాలు, మంటల నియంత్రణ పద్దతులను పర్యవేక్షించారు. భద్రతా ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించా రు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు బృంగి భాస్కర్, ఏ విజయ భాస్కర్, ఎన్నికల సూపరిండెంట్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వనమ్మకు నివాళులర్పించిన మహేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** మండలంలోని 66వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్, మాజీ దేవస్థానం ఛైర్మన్ బస్కూరి శ్రీను తల్లి బస్కూరి వనమ్మ గుండెపోటుతో మృతి చెందారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు హసన్‌పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డితో పాటు డివిజన్ నాయకులు ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ వైస్ ఛైర్మన్ తంగెళ్లపల్లి తిరుపతి, 66వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, జన్ను రవీందర్, ఆరెల్లి వెంకటస్వామి, వింజమూరి వెంకటేశ్వర్లు, పుల్ల రవీందర్, రామంచ దయాకర్, పెద్దమ్మ రాంనర్సింలు, గొర్రె కిరణ్‌కుమార్, బండ చంటిరెడ్డి, చంద రాజు, సంతోష్, వట్టె శ్రీనివాస్‌రెడ్డి, బిగుళ్ల సురేష్, కోడల మురళి, విసం సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## 21 నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఈ నెల 21వ తేదీ నుండి పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం అవుతున్నాయని హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి తెలిపారు. మార్చి 21నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తరగతి వార్షిక పరీక్షలు జరుగుతాయని, పరీక్ష వేళలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఉంటాయన్నారు. కాంపోజిట్ కోర్స్ పరీక్షల సమయం మధ్యాహ్నం 12 గంటల 50 నిమిషాల వరకు ఉంటుందన్నారు. ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ పరీక్షలకు ఉ:9:30 నుండి 11 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లు డీఈవో వెల్లడించారు. పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణ తేదీలను, పరీక్ష జరిగే సమయాన్ని తెలియజేశారు.

## వృత్తి ధర్మం ఆధారంగానే సరైన గుర్తింపు

ఎంఇఒ కొర్రసారయ్య

**ప్రజాపక్షం/ నర్సంపేట:** వృత్తి ధర్మం చేసే పని ఆధారంగానే సమాజంలో సరైన గుర్తింపు లభిస్తుందని నర్సంపేట మండల విద్యాధికారి కొర్ర సారయ్య అన్నారు. నర్సంపేట మండలంలోని భాంజిపేట ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడిగా పని చేసిన బి.వెంకటేశ్వర ప్రసాద్ పదవీ విరమణ సన్మాన సభ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కొర్ర సారయ్య మాట్లాడుతూ ఉద్యోగంలో వృత్తి నిబద్ధతతో పాటు సామాజిక సేవలో పాల్గొని పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు బోధన చేయడంలో వెంకటేశ్వర ప్రసాద్ గుర్తింపు పొందారు. పట్టుదలతో ప్రజలతో కలిసిపోయి ఉద్యోగ ధర్మాన్ని నెరవేర్చుకున్నారు. ఈ సన్మాన సభలో



హెచ్‌ఎం వెంకట్రామనర్సయ్య, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు దార్ల రవీందర్, కూనమళ్ళ కొమ్మాలు, మండల అధ్యక్షుడు ఎస్‌కే సర్దార్, యుటిఎఫ్ బాధ్యులు వెంకటేశ్వరరావు, పిఆర్‌టియు బాధ్యులు మల్లయ్య, గండి లింగయ్య, సురేందర్, కొర్ర రమేష్, గోపాల్ రావు, బుచ్చి రాములు, బి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు వెంకటేశ్వరప్రసాద్‌ను ఘనంగా సన్మానం చేశారు.

## దేవన్నపేట ఉన్నత పాఠశాలలో ప్రతిభా పాటవ పోటీలు



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ స్థాయిలో విద్యార్థులకు పఠన, లిఖిత, గణితోత్సవ ప్రతిభా పాటవ పోటీలను నిర్వహించారు. విద్యార్థుల లో దాగి వున్న సృజనాత్మకతను వెలికి తీయడం వారి నైపుణ్యాలను పరిశీలించి ప్రోత్సహించడం లాంటి లక్ష్యాలకు అను గుణంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు డి. రమాదేవి మాట్లాడుతూ ఈ పఠన, లిఖిత, గణిత, ప్రతిభా పాటవాల పోటీల సందర్భంగా విద్యార్థుల స్థాయిని అంచనా వేయడంతో పాటు వారికి కావలసిన శిక్షణ అవసరాన్ని తెలుసు కోవడానికి ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ స్థాయిలో ఉన్న 12 పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరికీ బహుమతి ప్రధానం చేయడం జరిగిందనీ ప్రధానోపాధ్యాయురాలు డి. రమాదేవి తెలిపారు.

## చలివేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని నెహ్రూ పార్క్ వద్ద గల ఫ్రెండ్స్ ట్రావెల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ప్రారంభమైందని, బాసరాలు, వాహనదారులు దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భరత్ రెడ్డి, ఓర్సు వెంకన్న, బిట్ల మనోహర్, ఫ్రెండ్స్ ట్రావెల్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల అభివృద్ధి విద్యతోనే సాధ్యం



**ప్రజాపక్షం/ నర్సంపేట:** బాలికల అభివృద్ధి విద్యతోనే సాధ్యమని, ఎన్ని ఆటంకాలు ఎదురైనా చదువును కొనసాగించాలని ప్రముఖ కవి, గ్రంథాలయ ఉద్యమకర్త కాసుల రవికుమార్ అన్నారు. నర్సంపేటలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకులం విద్యార్థులకు లీడ్ లైబ్రరీ, లీడ్ గ్రామీణ గ్రంథాలయాల వ్యవస్థాపకులు కాసుల రవికుమార్, శోభారాణి దంపతులు పుస్తకాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవాటుగా చేసుకోవాలని అన్నారు. జీవితంలో విజయం సాధించిన మహిళామణుల చరిత్రలను అధ్యయనం చేయాలని వారి అడుగుజాడల్లో నడవాలని అన్నారు. పేదరికాన్ని అధిగమించి విజేతలుగా నిలిచిన ఎందరో మంది విజయగాథలను ఆయన వివరించారు. కాసుల శోభారాణి మాట్లాడుతూ విద్యార్థులకు అందించిన ఈ 250 పుస్తకాలను సద్వినియోగం చేసుకుంటే త్వరలో మరిన్ని పుస్తకాలను అందిస్తామని అన్నారు. రానున్న రోజుల్లో బెస్ట్ రీడర్స్ అవార్డును కూడా పాఠశాల విద్యార్థులకు అందిస్తామని ఆమె తెలిపారు. చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వారు పుస్తకాలను బహుమతిగా అందించారు. పాఠశాల ఇంఛార్జ్ ప్రిన్సిపల్ ప్రియ రమ మాట్లాడుతూ ఎంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పాఠశాలకు పుస్తకాలు అందజేసిన రవికుమార్, శోభారాణి దంపతులను అభినందించి, ధన్యవాదాలు తెలిపారు. లైబ్రేరియన్ అనూష, టీచర్స్ శోభారాణి, సంధ్య, యాకూబీ, జ్యోతి, అశ్విని, రవళి, అలేఖ్య, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## 227 మంది విద్యార్థులు హాజరు :5 విద్యార్థులు గైర్హాజర్



**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కేంద్రంలో ఇంటర్మిడియట్ పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. మొదటి రోజు పరీక్షకు మొత్తం 232 మంది విద్యార్థులు హాజరు కానుండగా 227 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు. అందులో 5 గురు విద్యార్థులు గైరహాజరు అయ్యారని వివరించారు. గూడూరు మండలం కుంద్రంలో దామరవంచ గురుకులం బ్రాహ్మణపల్లి కస్తూర్బా గాంధి కోత్తగూడ మండలంలోని జ్యోతిరావు సూలే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు నిర్వహించారు. పరిక్ష కేంద్రాల చుట్టూ పోలీసులు 144 సెక్షన్ అమలు చేయడం జరిగిందని ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డ కఠన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై గిరిధర్ తెలిపారు.

## పిహెచ్‌సిని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య

**ప్రజాపక్షం / వేలేరు :** వేసకాలన్ని దృష్టిలో ఉంచుకొని వైద్య సిబ్బంది సంయమనం పాటిస్తూ సకాలంలో పేషెంట్లకు వైద్యసేవలు అందించాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా,అప్పయ్య అన్నారు.బుధవారం వేలేరు మండలంలోని ఎర్రబెల్లి,పీచర సబ్‌సెంటర్‌లతోపాటు మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించి చికిత్స పొందుతున్న పేషెంట్లను పరామర్శించి సకాలంలో వైద్యసేవలు అందుతున్నాయా ఆరోగ్యకేంద్రంలో సరైనమందులు ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.ఆయన మాట్లాడుతూ వేలేరు మండలం దాదాపుగా గ్రామీణ ప్రాంతం కాబట్టి ప్రజలు అనునిత్యం వివిధ పనులు చేసుకోవడం వలన అలసటకు గురయ్యే అవకాశం ఉన్నందున ఓఆర్ఎస్ ద్రాణం ప్యాకెట్లను అందుబాటులో ఉంచడమేకాకుండా వైద్య సిబ్బంది సంయమనం పాటిస్తూ పిహెచ్‌సికి వచ్చే పేషెంట్లకు సకాలంలో వైద్యసేవలు అందించేవిధంగా ఉండాలని కో రుతూ వైద్య సిబ్బంది కలిసి తమవిధులను సక్రమంగా నిర్వహించుకోవాలని సూ చించారు కార్యక్రమంలో డా,మేఘన,డా,మమత,హెచ్ఇఒ వెంకటేశ్వర్లు,హెల్త్‌సూపర్‌వైజర్ కుమారస్వామి,నర్సింగ్ఆఫీసర్ అనిత,ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లుపాల్గొన్నారు.

# రైతు సదస్సును జయప్రదం చేయండి



ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు): జిల్లాలోని రైతుల సమస్యలపై చర్చించుకోవడం కోసం ఏర్పాటు చేసిన రైతు సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండారి నరసింహులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ మిర్చి కల్లాలను సందర్శిస్తూ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎరాకు రూ.30వేల నుండి రూ. 50వేల వరకు కౌలుకు తీసుకొని మిర్చి వ్యవసాయం చేస్తే రకరకాల అంతుచిక్కని వైరస్‌లు వచ్చి ప్రభుత్వం ఏమో పురుగు మందులు, ఎరువుల ధరలు అదుపు చేయలేక కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ రైతులేమో ప్రయివేట్ వడ్డీలు తెచ్చి పంట పండిస్తే 10 నుండి 15 క్వింటాల దిగుబడి వస్తే తీరా మార్కెట్‌కు వెళ్ళి అమ్మితే పదివేల నుండి చివరికి రూ.13వేలు క్వింటాల్‌కు కనీస మద్దతు ధర రాకపోతే రైతులు ఏమైపోవాలని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫారసు ప్రకారం మద్దతు ధర నిర్ణయించి చట్టం చేయమని ప్రతిపక్షాలు కోరినప్పటికి పెడచెవిన పెట్టి పెట్టుబడిదారుల అనుకూల చట్టాలు చేస్తూ రైతులను పట్టించుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చి క్వింటాల్‌కు రూ.25వేలు నిర్ణయించాలని ఏటూరునాగారం కేంద్రంగా కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలనే అనేక డిమాండ్లతో నేడు వెంకటాపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సదస్సుకు రైతులు పెద్ద సంఖ్యలో కదిలి వచ్చి సదస్సును జయప్రదం చేయాలని ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ హాజరవుతున్నారు కావున పెద్ద సంఖ్యలో రైతులు హాజరై అనేక విషయాలు చర్చించుకొని సమస్యల సాధనకు కృషి చేద్దామని, ఆయన రైతులకు పిలుపునిచ్చారు. మిర్చి కల్లాల సందర్శనలో రైతు నాయకులు బండారి రమేస్, పల్నాటి పోషాలు, ఎలి శ్రీనివాస్, ఆకుల నరసింహయ్య, గుండపు లచ్చం, పల్నాటి మహేష్, ఆకునూరి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడలో నల్లబెల్లం పట్టివేత



ప్రజాపక్షం/మరిపెడ:మరిపెడలో నాటుసారాకి వినియోగించే నల్లబెల్లం, పటిక పోలీసులు పట్టుకున్నారు. అలాగే అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒకరిని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు మరిపెడ ఎస్ఐ బొలగాని సతీష్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మరిపెడలో విశ్వసనీయ సమాచారం మేరకు గిరిపురం క్రాస్‌రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా బైక్‌పై ఇద్దరు వ్యక్తులు ప్రజలకు గుడుంబా తయారీకి ఉపయోగించే నల్లబెల్లం, పటిక తీసుకువెళుతుండగా వారిని పట్టుకుని వారి నుంచి ఒక క్వింటా నల్లబెల్లం, 10కెజిలు పటిక స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారు రూ.11వేలు ఉంటుందన్నారు. ఈ మేరకు నల్లబెల్లం తరలిస్తున్న మరిపెడ మండలం దంటకుంట తండాకు చెందిన భూక్య యోగిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.అలాగే ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణాచేస్తున్న ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం బంధం పల్లి గ్రామానికి చెందిన పెరుమాళ్ళనాగరాజుపై కేసు నమోదు చేసి నిందితుడిని తహసీల్దారు వద్దరూ.లక్ష పూచికత్‌పై బైండోవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ప్రభుత్వ అధికారుల అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని ఎస్సై సతీష్ హెచ్చరించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సిరెడ్డి

ప్రజాపక్షం/పాలకుర్తి: మండల కేంద్రంలోని రెడ్డి గార్డెన్స్‌లో దర్దేపల్లి గ్రామానికి చెందిన తాడెం సారయ్య కుమారుని వివాహ మహోత్సవ వేడుకలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఆమె వెంట బ్లాక్ కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు బైరు బార్గవ్, వి యాకాంతరావు, బాస్కర్, సోమయ్య, వెంకన్న, శ్రీనివాస్, కొమురు, మల్లు ప్రభాకర్, తదితరులున్నారు.

## బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ



ప్రజాపక్షం/గూడూరు: మహబూబాబాద్ జీల్లా గూడూరు మండల కెంద్రంలో ఇటీవల కాలంలో వివిధ కిరణాలతో అనారోగ్యంతో ఉన్న మృతి చెందిన వారి కుంటుంబ సభ్యులను మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుండోత్ కోమ్మాలు నాయక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి పరామర్శించారు. ముందుగా గూడూరు గ్రామపంచాయతీ కలకత్తా తండా మాజీ వార్డుమెంబర్ వాంకుడోత్ శ్రీను సతీమణి విజయ గత కోంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా వారి ఇంటికీ వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్ని చెప్పి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అదేవింధంగా చంద్రుగూడెంలోని నీలం వీరయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి ఇంగికీ వెళ్లి ఆకుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు సాక్షి జర్నిలిస్ట్ పానుగంటి శ్రీనువాస్ వారి సతీమణి ఇంట్లో కాల్స్ కిల్లై కిదపడగా గాయం కావడంతో వారింటికి వెళ్లి పరామర్శించారు.చంద్రుగూడెంలో మహమ్మద్ ఖాసీం వారికీ వెళ్లి పరామర్శించారు.బండి శ్రీను సతిమణి బైక్ యాక్సిడెంట్‌లో గాయపడగా వారి ఇంటికీ వెళ్లి పరామర్శించారు.కలకత్తా తండా వాసీ వాంకుడోత్ వెంకన్న గత కోంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా వారి కూడా పరామర్శించా. కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు ఎండి రసూల్ రాసమల్ల యాకయ్య ఎల మందల శ్రీనువాస్ వల్లెపు నాగరాజు సూర శ్రీనువాస్ రూపురెడ్డి వెంకటరెడ్డి రాయులు సునిల్ సురెందర్ సమ్మయ్య తదితరులు పాల్గోన్నారు.

## మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

### స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య




ప్రజాపక్షం/రఘునాథపల్లి: గడిచిన 14 నెలలుగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని, మాయ మాటలతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందని స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య అన్నారు. బుధవారం మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సరైన కాలంలో నీళ్లు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతుందన్నారు. స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు జరిగిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందన్నారు. విలువలు మాట్లాడే కడియం శ్రీహరి ఏ మాత్రం రాజ్యాంగం పట్ల విలువ గనుక ఉంటే వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలిచి ఆయన తన నీతి నిజాయితీ నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఏప్రిల్ నెలలో బీఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలని ఇప్పటికే కేసీఆర్ పిలుపునిచ్చారన్నారు. ప్రతి ఒక్కరు ప్రతిపక్షంగా ప్రజల పక్షాన పోరాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.జెడ్పీ స్టాండింగ్ కమిటి మాజీ చైర్మన్ మారపాక రవి, మాజీ జెడ్పీటీసీ బానోతు శారద, మాజీ ఎంపీపీ వై కుమార్‌గౌడ్, జిల్లా నాయకుడు గూడ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## కడియంకు కలిసిన రైతులు



ప్రజాపక్షం/లింగాలఘణపురం:మండలంలోని బండ్లగూడెం గ్రామానికి చెందిన, వేసవి కాలం సందర్భంగా, రైతులు మండలంలోని, నవాబుపేట రిజర్వాయర్ ద్వారా, కెనాల్ కాలువలకు నీటిని విడుదల చేసి పంట పొలాలు ఎండిపోకుండా చేయాలని రైతులు, కడియం శ్రీహరి ని రైతుల కోరగా ఈ విషయం పై, మంగళవారం రోజున విడుదల చేసింది సందర్భంగా, బుధవారం రోజున, ఆయన నివాసంలో, రైతులు ఆయన ను మర్యాదపూర్వకంగా కలిసి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటం కుమారస్వామి, దూసరి గణపతి, రాగల్ల రవి, ప్యా ప్యాట అంజయ్య, మహేందర్, వెంకటయ్య, రాములు, రాజు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ముసిపట్ల విజయ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే



ప్రజాపక్షం/రఘునాథపల్లి: జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్‌చైర్మన్, బీఆర్ఎస్ మండల కో ఆర్డినేటర్ ముసిపట్ల విజయ్ జన్మదిన సందర్భంగా బుధవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధఃగా బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నియోజకవర్గ నాయకురాలు తిప్పారపు రమ్య జన్మదినం సందర్భంగా ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటి మాజీ చైర్మన్ మారపాక రవి, మాజీ జెడ్పీటీసీ బానోతు శారద, మాజీ ఎంపీపీ వై కుమార్‌గౌడ్, జిల్లా నాయకులు గూడ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసోమేశ్వర ఆటో యూనియన్ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా రవి, కృష్ణమూర్తి



ప్రజాపక్షం/పాలకుర్తి: మండల కేంద్రంలోని (జనగామ రూట్) శ్రీసోమేశ్వర ఆటో యూనియన్ నూతన అధ్యక్షునిగా గిరగాని రవి, ప్రధాన కార్యదర్శిగా చిదురాల కృష్ణమూర్తిలు ఏకగ్రీవంగా ఎన్నికైటన్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో యూనియన్ సభ్యులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు. ఉపాధ్యక్షునిగా కసరబోయిన నరేష్, కోశాధికారిగా పసలాది శంకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, కార్యదర్శులు మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యల పరిష్కారాకి కృషి చేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ ఎంపిపి మల్లం రాజు సేవలు చిరస్మరణీయం



ప్రజాపక్షం/గజ్వేల్:పేద వర్గాల అభ్యున్నతిలో మాజీ ఎంపీపీ మల్లంరాజు సేవలు చిరస్మరణీయమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం కొల్గూరులో ఆయన అభిమానులు మల్లం రాజు విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించగా, డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి, గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, డిబిఎఫ్ జాతీయ నేత శంకర్ తదితరులు హాజరై మల్లంరాజు విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన అందించిన సేవలను వారు గుర్తు చేయగా, పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన ఆయన పార్టీలకతీతంగా పథకాలను వర్తింపజేసినట్లు గుర్తు చేశారు. గజ్వేల్ మండల, కొల్గూరు గ్రామ అభివృద్ధిలో మల్లం రాజు పాత్ర ఎంతో కీలకమని, ఆయన లేని లోటు ఎవరూ తీర్చలేనిదని వివరించారు.

# ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు

### కలెక్టర్ వల్లూరు క్రాంతి

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** జిల్లాలో ఇంటర్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. బుదవారం సంగారెడ్డి బస్టాండ్ సమీపంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్షల కేంద్రాన్ని జిల్లా కలక్టర్ వల్లూరి క్రాంతి ఆకస్మిక తనఖీ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో బుదవారం నుండి ప్రారంభమైన ఇంటర్ పరీక్షల కోసం 54 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఇంటర్ పరీక్షలకు 34వేల 614 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతవరణంలో జరిగేలా అన్ని రకాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సిట్టింగ్ స్క్వాడ్ ఫ్లయింగ్‌స్క్వాడ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలలో తాగునీటి వసతి కల్పించడంతో పాటు వైద్య ఆరోగ్య సిబ్బంది అత్యవసర మందులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మద్య నిర్ధేశిత కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవిందరాం, పరీక్ష కేంద్రం చీప్ సూపరెంటెండెంట్ సంబందిత అధికారులు ఉన్నారు.



## ఎల్ఆర్ఎస్ ప్రక్రియ షురూ

ప్రజాపక్షం/జనగామ టౌన్: ఎల్ఆర్ఎస్ కింద ప్లాట్ల క్రమబద్ధీకరణ ప్రక్రియను రాష్ట్ర పురపాలకశాఖ ప్రారంభించింది. నిషేధిత జాబితాలో లేని సర్వే నెంబర్లలోని ప్లాట్లకు ఆటోమెటిక్ ఫీజు చెల్లింపు పత్రాల జారీ సోమవారం నుంచి మొదలుపెట్టింది. ఏవైనా కారణాలతో దరఖాస్తులు తిరస్కారానికి గురైతే పునఃపరిశీలనకు అవకాశమిచ్చింది. దీంతో నాలుగేళ్లుగా ఎల్ఆర్ఎస్‌కు ఎదురుచూస్తున్న ప్రజలకు వెసలుబాటు లభించనుంది. స్థలాల క్రమబద్దీకరణలో 25శాతం రాయితీ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ప్రజలను కలెక్టర్ కోరారు.నేడు ఉదయం పట్టణంలోని పురపాలక కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ ప్రక్రియపైన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. సందేహాలు ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవగాహన కార్యక్రమానికి హాజరై నివృత్తి చేసుకోవచ్చన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 205 కేజీల గంజాయి

**ప్రజాపక్షం/ పటాన్‌చెరు:** సెప్టిక్ ట్యాంకర్లో అక్రమంగా 205 కేజీల గంజాయిని టీటీఎప్‌టీమ్ ఏఓబి నుంచి మహారాష్ట్రకు గంజాయి రవాణా చేయబడుతున్న పట్టుకున్నారు. శతకోటి ఉపాయాలకు అనంత కోటి మార్గాలు అన్నట్లు గంజాయి రవాణను ఎక్సైజ్ పోలీసు ఎక్కడిక్కడ అడ్డుకుంటున్నా అక్రమార్కులు ఎక్సైజ్ పోలీసు ఎక్కడిక్కడ అడ్డుకుంటున్నా అక్రమార్కులు ఎక్సైజ్ పోలీసులకు కంట పడకుండా సెప్టిక్ ట్యాంకర్ తరలిస్తే ఎవ్వరికి అనుమానం రాదని భావించి అక్రమంగా రవాణావుతున్న గంజాయిని పటాన్ చెరు లో డీటీఎప్ ఎక్సైజ్ పోలీసుల టీమ్ రూ. 1.02 కోట్ల విలువ చేసే 205 కేజీల గంజాయిని బుదవారం పట్టుకున్నారు. ఎఓబి చిత్ర కొండ ప్రాంతం నుంచి మహారాష్ట్ర సోలాపూర్ కు చెందిన దీపక్ నాగ్నాథ్ గోయ్ అనే వ్యక్తి నారాయణ ఖేడ్ ప్రాంతవాసి బీమ్మింగ్ మాదవ్ వ్యక్తికి చెందిన సెప్టిక్ ట్యాంకును తీసుకువెళ్లే అందులో గంజాయిన తరలించాడానికి మాస్టర్ ప్లాన్ వేశారు. సెప్టెక్‌ట్యాంక్లో ఎవ్వరికి అనుమానం రాకుండా గంజాయి పెట్టి గంజాయి కనపించకుండా చెత్త ప్లాస్టిక్ పని స్థలాల్లో వాడే హెల్మేట్లు కప్పి గంజాయిని భద్రాచలం, సూర్యపేట, మురిపేట, పెద్ద అంబర్ పేట, ప్రాంతాల నుంచి పటాన్ చెరుసమీపంలోని కొల్లూరు ప్రాంతంలో వెలుతుండగా డీటీఎప్ సీఐ దుబ్బాక శంకర్ టీమ్ సభ్యులు కలిసి పథకం ప్రకారం పటుకున్నారు.గంజాయిని పట్టుకున్న టీమ్ డీటీఎప్ సిఐ దుబ్బాక్ శంకర్‌తో పాటు ఎస్సైలు సతీష్, శ్రీనివాస్‌రెడ్డి, జి. హన్మంత్ కానిస్టేబుల్ల అంజిరెడ్డి, అరుణజ్యోతి , ప్రభాకర్, శివకాంతులు ఉన్నారు. సెప్టెక్ ట్యాంకర్‌తో పాటు ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. గంజాయిని పట్టుకున్న డీటీఎప్ టీమును ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి కమలాస్‌రెడ్డి, మెదక్ డిప్యూటీ కమీషనర్ జె .హరికిషన్, అసిస్టెంట్ కమీషనర్, జి. శ్రీనివాస్‌రెడ్డి, ఎక్సైజ్ సూపరిండెంట్ ఎస్ నవీన్ చంద,ను అబినందించారు.

## సమయపాలన పాటించని ఆర్‌టిసి అధికారులు



**ప్రజాపక్షం/హుస్నాబాద్:** హుస్నాబాద్ నియోజకవర్గ పరిదిలో రవాణ శాఖ మంత్రి ఈలాకలో ఉన్న ఏకైక హుస్నాబాద్ డిపో నుండి జనగాం, సిద్ధిపేట, వరంగల్. కరీంనగర్, హైద్రాబాద్ ప్రాంతాలకు వెళ్ల వలసిన ప్రయానికులు అర్ టి సి అధికారుల నిర్లక్ష్యంతో సమయపాన పాటించక పోవడంతో ప్రయానికులో తీవ్ర ఇబ్బందుల పడుచున్నారని డి ఎం కల్పించుకుని వెంటనే బస్సు ఏర్పటు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లెశ్ డిమాండ్ చేశారు. బుధవారం అయన అర్‌టిసి బస్సుస్టాండ్‌లో బస్సులు లేక ఇబ్బంది పడుచున్న ప్రయానికుల సమస్యలను అడిగి తెలుకున్నారు. పగలు కరీంనగర్‌కు 3 గంటలకు వెళ్ల వలసిన బస్సు దాదాపు గంట సేపు బస్సులు రాక పోవడంతో ప్రయానికులు తీవ్ర ఇబ్బంది పడ్డిరని అయన అరోపించారు. బస్సస్టాండ్‌లో కంట్రోలర్ , ప్రయానికుల గైడు లేక పోవడంతో ప్రయానికులు ఎవరిని అడగాలో తెలియని అయోమయ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గత రెండు నెల్లక్రితం డాయల్ యువర్ డి ఎం కు ఫోను చేసిన ఎలాంటి ఫలితం లేదని అన్నారు. బస్సస్టాండ్‌లో కంట్రోలరు గాని గైడు గాని, సమయపాలన పాటించని అధికారులను వెంటనే తొలగించాని అయన అర్ టి సి అధికారులను కొరారు.

## చట్టాలపై మహిళలకు అవగాహన...



**ప్రజాపక్షం/రామాయంపేట:** బాల్య వివాహాలు, బాలికలపై అత్యాచారాలు, జెండర్ ఈక్వాలిటి తదితర చట్టాలపై మహిళా సాదికారిక కేంద్రం, మిషన్ శక్తి జెండర్ స్పెషలిస్ట్ నాగమణి అవగాహన కల్పించారు. బుదవారం పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలకు చదువుతో పాటు సమాన హక్కుల కల్పించాలని, వరకట్న, లైంగిక వేదింపులు, డిజిటల్ సేవలపై వివరించారు. ఫోక్స్ చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలు అత్యవసర సమయంలో 181,1098,100 టోల్ ఫ్రీ నంబర్‌లను అత్యవసర సమయంలో ఉపయోగించుకోవాలన్నారు. పిసిపిఎన్‌డిటి చట్టం, స్కానింగ్, డైనోసార్ సెంటర్లు, అక్రమ రవాణపై వివరించారు. రమేష్ మాట్లాడుతూ సైబర్ క్రైం, సుకన్య సమృద్ధి యోజన పథకాలు, మత్తు పదార్థాల నిర్మూలన తదితర అంశాలపై వివరించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శ్యామల, సుజాత, ఓ.పద్మతో తల్లులు, మహిళలు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలన

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:** ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వార్షిక పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ మనుచౌదరి సందర్శించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఇంటర్ మొదటి సంవత్సరం ప్రగతి జూనియర్ కళాశాల, న్యూ జనరేషన్ కాలేజీ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను అకస్మికంగా తనికీ చేశారు. పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. ఏ పరీక్ష కేంద్రంలో ఎంతమంది విద్యార్థులు గైర్హాజరైనారని, సమయానికి పరీక్ష కేంద్రానికి ప్రశ్నా పత్రాలు చేరుకున్నాయా ? పరీక్ష కేంద్రంలో ఇంకేమైన వసతులు అవసరమో తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రశాంతంగా, సౌకర్యవంతంగా రాసేందుకు గాలి, వెలుతురు, సరిగ్గా చూడాలన్నారు. అలాగే అంద దివ్యాంగులకు ప్రత్యేక సహాయకుల ద్వారా పరీక్ష రాసేందుకు ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలని పరీక్ష కేంద్రాల చీప్ సూపరింటెండట్లకు సూచించారు. ఎండలు అధికంగా ఉన్నందున ప్రతి పరీక్ష కేంద్రం వద్ద చల్లని నీరు ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్‌రెడ్డి ఉన్నారు.

* మే 4న జిల్లాలో నీట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ మనుచౌదరి

మే4న సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగే నీట్ పరీక్ష నిర్వహించేందుకు అనువైన పరీక్ష కేంద్రాలు బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ మనుచౌదరి పరిశీలించారు. జాతీయ స్థాయిలో నిర్వహించే నీట్ పరీక్ష కోసం నేషనల్ టెస్టింగ్ కమిటి మార్గదర్శకాల ప్రకారం పరీక్ష కేంద్రాల్లో గల గదుల సంఖ్య, పార్కింగ్ సౌకర్యం, టాయలెట్స్, విద్యుత్ సరఫరా, ఫర్నిచర్‌లను పరిశీలించారు. మం గళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు పలు కళాశాలలను పరిశీలించారు. వీటిలో అన్ని సౌకర్యాలతో కూడిన మూడు సెంటర్లను ఎంపిక చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట డిఈఓ శ్రీనవాస్, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ సూర్యప్రకాశ్. ఈడిఎం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు



**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని కస్తూర్బా, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, మోడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 306 మంది విద్యార్థులకు గాను ఇద్దరు గైర్హాజరు అయినట్లు పరీక్షల విభాగం సూపరిండెంట్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రమోద్‌కుమార్ తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. గురువారం ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రారంభమవుతాయని విద్యార్థులు సకాలంలో హాజరుకావాలన్నారు.

## దివ్యాంగులకు యుడిఐడి నంబర్‌ను కెటాయించాలి:జేసి



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ప్రతి దివ్యాంగులకు యూడిఐడీ నంబర్‌ను కెటాయించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. సెర్ప్ ప్రధాన కార్యనిర్వహణ అధికారి దివ్య దేవరాజన్ ఆదేశాల మేరకు బుధవారం ఆయన జిల్లా హాస్పిటల్‌ను సందర్శించారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గోపాల్‌రావుతో కలిసి యూడిఐడీ విభాగం ఏర్పాటుకు కావాల్సిన పనులు చేపట్టేందుకు హాస్పటల్‌లోని 2వ అంతస్తులో ఖాలీ ప్రదేశాన్ని పరిశీలించడం జరిగింది. అనంతరం వసతి సదుపాయాలపై డాక్టర్‌లతో వారు సమావేశం నిర్వహించారు. ప్రతి దివ్యాంగునికి యూడీఐడీ నెంబర్‌ను కెటాయించాల్సి ఉన్నందున ప్రత్యేక విభాగం తప్పక అవసరమన్నారు. అదనపు కలెక్టర్ వెంట వైద్యకళాశాల ప్రిన్సిపల్ గోపాల్‌రావు, డాక్టర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో పూర్తిగా కాలిపోయిన ఇళ్లు



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని కోనాయిచలం గ్రామంలో జోగుబాబు ఇళ్లు విద్యుద్ఘాతంతో పూర్తిగా కాలిపోవడంతో విషయం తెలుసుకున్న తిడుగు గ్రామానికి చెందిన అంకేశ్వరపు హరిప్రసాద్, రంగు సరేష్ వారి ఇంటికెళ్లి దగ్ధమైన ఇంటిని పరిశీలించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కోనాయిచలం గ్రామానికి చెందిన రడపాక భాస్కర్ ఆధ్వర్యంలో బాబు ఇంటికి కావాల్సిన వంట సామాగ్రిని అందజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటా నన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామస్థులు, తదిత రులు పాల్గొన్నారు.

## 100 ఫీట్ల రోడ్డుకు మార్కింగ్ చేసిన ఆర్అండ్‌బి, గ్రామ పంచాయతీ అధికారులు

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం రోడ్డు వెడల్పు పనులకు ఆర్ అండ్ బి అధికారులు గ్రామపంచాయతీ అధికారులు శ్రీకారం చుట్టారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా 50 ఫీట్ల వెడల్పుతో మార్కింగ్ చేశారు. ఆర్అండ్‌బి ఏఈ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో కొలతలు పూర్తి చేశారు. సుమారు 18 కోట్లతో సెంట్రల్ లైటింగ్ సిస్టం రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం కానున్నాయి. త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు ఎఈ నవీన్ రెడ్డి తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్ తదితర సిబ్బంది ఉన్నారు.

## ఎస్ఎస్‌సి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టండి

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుదవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పదవ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లపై విద్యా, రెవెన్యూ, పోలీస్, వైద్య, పోస్టల్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చ్ 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలకు 21 సెంటర్లలో మొత్తం 3134 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు అయన పేర్కొన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున సిట్టింగ్ స్క్వాడ్ లు, అలాగే చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంటల్ అధికారులను నియమించామన్నారు. అదేవిదంగా ఏర్పాటు చేసే 2 రూట్లలో రూట్ అధికారులను కేటాయించామని వెల్లడించారు. ఈ సమావేశం లో అడిష్నల్ ఎస్.పి. సదానందం, డిఎంహెచ్ఓ గోపాల్ రావు, విద్యుత్ శాఖ డిఈ నాగేశ్వర రావు, ఏఎంవిఐ వినోద్ రెడ్డి, ఆర్టీసి కంట్రోల్ మోహన్, ఎస్‌టిఓ సురేష్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సురేందర్, ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణాధికారి జయదేవ్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రదానోపాధ్యాయునిగా శవనబోయిన నవీన్, రీజినల్ జాయింట్ డైరక్టర్‌గా ఇంతల సాత్విక, డీఈవోగా ఎర్ర సాత్విక, డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్‌గా తాటికాయల యశ్వంత్, మండల విద్యాధికారిగా తాటికాయల పాల్సన్‌రాజ్ వ్యవహరించడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశానికి పాఠశాల హెచ్ఎం మంగు జయప్రకాశ్ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పసునూరి కవిత, వెంగల జితేందర్, దామెర ఉపేందర్, మోదుగ వనజాత, పీడీ భూక్యా వంశీకృష్ణ, ఆర్ట్స్ ఇన్స్‌ట్రక్టర్ దీకొండ మాధవి, ఆఫీస్ సబ్బార్డినేట్ ప్రశాంత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** మెదక్ జిల్లాలో ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని బుధవారం పట్టణంలోని మెదక్ జిల్లా కేంద్రంలో బాలుర జూనియర్ కళాశాల, టీజీఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరుపై ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల పనితీరు, స్క్రైబ్ విధానం గురించి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మెదక్ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని పరీక్ష మొదటి రోజు 6410, పరీక్ష రాయాల్సి ఉండగా 6,180 మంది పరీక్షకు హాజరయ్యారని 230 వివిధ కారణాల వల్ల పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే కేంద్రంలోకి అనుమతించాలని, ఎలక్ట్రానిక్ గడియారాలు, మొబైల్ ఫోన్ల వంటి ఉపకరణాలను ఎట్టి పరిస్థితుల్లో ను అనుమతించకూడదని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మంథని నియోజక వర్గంలోని పదవతరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేకంగా రూపొందించిన పదవతరగతి స్టడీ మెటీరియల్ ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్థానిక కాంగ్రెస్ శ్రేణులు విధ్యార్థులకు అందజేశారు. సులభతరమైన పద్ధతిలో నేర్చుకొని పదవ తరగతి పరీక్షలలో రాణించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన స్టడీ మెటీరియల్ ను జిల్లా పరిషత్ పాఠశాలలో సుమారు 40మంది విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం మాజీ ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి, మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మెంగాని అశోక్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ, గ్రామ శాఖ అధ్యక్షులు మంగాయి లక్ష్మణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గందెసిరి సత్యనారాయణ, షేక్ జానీ, మధుసూదన్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజుపేట ఉన్నత పాఠశాలలో గోమాత విజ్ఞాన పరీక్షలు




**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో రాజుపేట ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బానోతు బాలాజీ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో గోమాత విజ్ఞాన పరీక్షల్లో ఎంపికైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్(31 మంది విద్యార్థులు) అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గోవుల వల్ల కలిగే లాభాలు గోవు నుండి వచ్చే పాలు పెరుగు వెన్న నెయ్యి పంచికం పేడ వంటి వాటితో తయారు చేసే పంచగవ్యతో సేంద్రీయ వ్యవసాయం సేంద్రీయ ఉత్పత్తుల వంటి వాటిలో భారతదేశ వ్యాప్తంగా వాడుతున్నారని తెలిపారు. రాబోయే కాలంలో మీ మీ గ్రామాలలో గోవులు ఉన్నటువంటి వారు ఈ విధంగా ఉత్పత్తులతో అనేక రకాల లాభాలు ఉపయోగించుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగమణి జీఎస్ ఎన్ ప్రసాద్ వీరనారాయణ, జమున పావని రామారావు, రాజ్యలక్ష్మి, గణేష్ పద్మ, ప్రవీణ్ కుమార్, గద్దం శ్రీనివాస్, గుండారపు శ్రీనివాస్, అల్లం శ్రీనివాస్, పోషన్న, రాజయ్య, మహాదేవి, సుజాత, సురేందర్, మొదలగువారు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## వర్గీకరణలో ఎస్‌సిలకు 11శాతం రిజర్వేషన్:ఎంఆర్‌పిఎస్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణలో మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా ఇంచార్జి అంబాల చంద్రమౌళి మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో డబ్బులతో ప్రదర్శన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాదిగ మాట్లాడుతూ, ఆగస్టు 1 వచ్చినటువంటి తీర్పును అనుసరించి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రిటైర్డ్ జడ్జి షమీం అక్తర్ తో కమిటీ వేయడం జరిగిందని, కమిటీ నిర్ణయం మేరకు 15 లక్షలు ఉన్నటువంటి మాలలు, ఉపకులాలకు 5 పర్సెంట్ రిజర్వేషన్లు కల్పించారని, 33 లక్షలు ఉన్న మాదిగ, మాదిగ ఉపకులాలకు 9 రిజర్వేషన్లను ఇవ్వడం మాదిగలకు అన్యాయం చేయడమేనని, ఇది సరైంది కాదని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మరో పోరాటానికి పిలుపునిచ్చారని అన్నారు. మాదిగలకు 11 రిజర్వేషన్లు ఇచ్చి ఏబిసిడిలుగా వర్గీకరించాలని డిమాండ్ తో తెలంగాణ రాష్ట్రంలో లక్షల డప్పులు వేల గొంతుల నినాదంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలాది కార్యకర్తలతో కళాకారులతో మహాప్రదర్శన చేయడానికి ఆదేశించడం జరిగిందని దానిలో భాగంగానే జిల్లా కేంద్రంలో జిల్లా కేంద్రంలో మహా ప్రదర్శన చేయడం జరిగిందని, చంద్రమౌళి మాదిగ తెలిపారు. తెలంగాణ కేబినెట్లో రెండు మంత్రి పదవులు ఇవ్వాలని, అసెంబ్లీలో 11 శాతం రిజర్వేషన్లు వెంటనే ఆమోదింప చేయాలని చంద్రమౌళి మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ, రోంటల సంపత్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణుల ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శైలజ రామయ్యర్ దంపతుల పెళ్లి రోజు సందర్భంగా బుధవారం కాళేశ్వరం గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కాళేశ్వర ముక్తీశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. వారి దాంపత్య జీవితం నిండునూరేళ్ళు సుఖసంతోషాలతో కొనసాగాలని స్వామి వారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ముస్లిం మత పెద్దలతో అధికారులు సమావేశం

**ప్రజాపక్షం/వాజేడు :** ములుగు జిల్లా వాజేడు మండల లోని ముస్లిం మత పెద్దలతో బుధవారం తాహసిల్దార్ కార్యాలయంలో అధికారులు సమావేశం నిర్వహించారు. పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపాసన దీక్షలు చేస్తున్న ముస్లిం సోదర,సోదరీమణులకు ఎటువంటి ఇబ్బందులకు కలగకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి వారి కావాల్సిన మౌలిక సదుపాయాల నిరు వీధిదీపాలు, వైద్యం, 24 గంటలు కరెంటు, పారిశుద్ధం వంటి సదుపాయాలతో పై అలాగే చివరి రోజు జరుపుకునే రంజాన్ పండుగ గురించి అధికారులు చర్చించారు. ఈ సమావేశంలో తహాహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో విజయ, ఆఫీసర్ మధుకర్, వాజేడు ఎస్ఐ రాజ్ కుమార్, విద్యుత్ శాఖ ఏఈ మహమ్మద్ అర్షద్, సత్యనారాయణ, కుమారస్వామి, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## గండ్ర గౌతమ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** బిఆర్ఎస్ రాష్ట్రా యువజన నాయకులు, (జిఎంఆర్) ట్రస్ట్ చైర్మెన్, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి తనయుడు గండ్ర గౌతమ్ రెడ్డి జన్మదిన వేడుకలు అర్బన్ యూత్ అధ్యక్షులు బుర్ర రాజు గౌడ్ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు కటకం జనార్ధన్, గండ్ర యువసేన నాయకులు కట్ల పూర్ణాచెందర్, శ్రీకాంత్ పటేల్, ముత్తు, ప్రేమ్, రాపాల రాకేష్, దిలీప్, మనోజ్, మనోహర్ తిరుపతి, చారి, శ్రీకాంత్, రాకేష్ నేత, సందీప్, లడ్డురాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం



**ప్రజాపక్షం/రేగోడ్:** మండలంలోని టి లింగంపల్లి చౌదర్పల్లి గ్రామాల్లోని పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా బోధిస్తూ స్వయం పాలన దినోత్సవం జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఎం ఈఓ గురునాథ్ హెచ్ఎంలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పింఛన్ కోసం అవ్వ పాకకుంటూ



**ప్రజాపక్షం/రేగోడ్:** పింఛన్ డబ్బుల కోసం ఓ వృద్ధురాలు పాకుకుంటూ బ్యాంకు వద్దకు వెళ్లడం చూసిన పలువురు అయ్యో పాపం అంటూ బాధపడ్డారు బుధవారం రేగోడ్ గ్రామానికి చెందిన వృద్ధురాలు జయమ్మ పించన్ డబ్బల కోసం బ్యాంకు వద్దకు వెళ్ళింది కాళ్ళు నడవలేని స్థితిలో పాకుకుంటూ రోడ్డుపై వెళ్లడాని చూసి ఇదేమి కర్మ అంటూ బాధపడ్డారు బ్యాంకు మిత్రలో ఇంటికే వెళ్లి పింఛన్ డబ్బులు ఇవ్వాల్సి ఉండగా సమయానికి రాకపోడంతోనే బ్యాంకు ల చుట్టూ తిరుగుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## బతుకమ్మ స్థలం కనుమరుగైయ్యే ప్రమాదం

**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలం రాజుపేట గ్రామంలో ఎస్సీ కాలనీలో కాలనీవాసులందరూ కలిసి గత 30 సంవత్సరాల నుండి కొంత స్థలాన్ని దేవుడి పేరు మీద కేటాయించుకొని, అక్కడే అన్ని పండగలు జరుపుకునేవారు, ముఖ్యంగా బతుకమ్మ వేడుకని అద్భుతంగా అందరూ కలిసి అదే స్థలంలో గత 15 సంవత్సరాల నుండి జరుపుకునేవారు ఈ బతుకమ్మ స్థలం ఎస్సీ కాలనీలో కనుమరుగయ్యే పరిస్థితి వచ్చింది. దేవుడి పేరు మీద ఉన్న స్థలం కాబట్టి ఆ స్థలంలో గుడి నిర్మించాలని కాంగ్రెస్ నేతలు నిర్ణయం తీసుకున్నారు. ఎస్సీ కాలనీ ప్రజల, ఎస్సీ కాలనీలో ఉన్న మహిళల స్పందన అంగీకారం తెలుసుకోకుండా ఈ నిర్ణయాన్ని తీసుకోవడం సరైనది కాదు. చేసేది మంచి పని అయ్యినా అందరి అభిప్రాయాలు తెలుసుకునే కనీస బాధ్యత ఉండాలి కదా ఈ స్థలంలో గుడి వస్తుంది మంచిదే. కానీ బతుకమ్మ ఆడే స్థలం లేదని మహిళలు లోలోపలే బాధపడుతున్నారు. ఎస్సీ కాలనీ వాసులకు ఇదే స్థానిక కాంగ్రెస్ నేతలు బతుకమ్మ ఆడడానికి ఒక అనుకూలమైన, విశాలమైన స్థలాలను కేటాయించాలి లేనిచో కాలనీ బతుకమ్మ పండుగ కనుమరుగైయ్యే ప్రమాదం ఉంది. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ముందు తరాలు వారసత్వ సంపద ఇవ్వలేని పరిస్థితిలో కాలనీ వాసులు ఉంటారు. కావున గుడి నిర్మాణానికి మేము ఏమాత్రం వ్యతిరేకంగా కాదు గుడి నిర్మాణానికి మేము మద్దతు ఇస్తున్నాం కానీ బతుకమ్మ ఆడడానికి స్థిరమైన స్థలాన్ని స్థానిక కాంగ్రెస్ నేతలు కేటాయించకపోతే, అప్పుడు తీవ్ర పరిణామాలు స్థానికుల నుండి ఎదుర్కోవాల్సి వస్తుంది అని సామజిక కార్యకర్త జై భీమ్ రామ్మోహన్ అన్నారు.

## జిఎంను కలిసిన సింగరేణి కాంట్రాక్ట్ సెక్యూరిటీ గార్డ్స్ నూతన కమిటీ




**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ఇటీవలే నూతనంగా సింగరేణి కాంట్రాక్ట్ సెక్యూరిటీ గార్డ్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఏఐటీయూసీ అనుబంధ సంఘంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కమిటీని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ ఆధ్వర్యంలో సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ సెక్యూరిటీ గార్డ్స్ ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై జిఎంతో చర్చించారు. సింగరేణి కాంట్రాక్ట్ సెక్యూరిటీ సమస్యలపై జిఎం సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జి.సుధాకర్ రెడ్డి, రవి కుమార్, కాంట్రాక్టు కార్మికుల ఇంచార్జి నూకల చంద్రమౌళి కాంట్రాక్ట్ సెక్యూరిటీ గార్డ్స్ నూతన కమిటీ పాల్గొన్నారు.

## నందగోకులం ఉచిత వైద్య శిబిరం



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని నందగోకులం గ్రామంలో బుధవారం రోజున ఆర్వీఎం హాస్పిటల్ వారు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో అన్ని రకాల టెస్టులు సంబంధించిన మందులు స్థానికులు అవసరం ఉన్నవారికి పంపిణీ చేశారు. ఏదైనా ఆరోగ్యపరమైన సమస్యలు ఉన్నవారు ఆర్వేయం ఆస్పత్రికి వచ్చి చేయించుకోగలరని తెలిపారు. పేద ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం అన్ని పరీక్షలు ఉచితంగానే చేయించి ఉచిత మేఘా వైద్య శిబిరాల ద్వారా ఆర్వీఎం సేవలు ప్రజలకు తెలివాలని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ క్యాంపు నందు వైద్యులు గుర్తించిన అనారోగ్య సమస్యలతో బాధపడే రోగులకు మందులు టానికులు ఉచితంగా పంపిణీ చేయడంతో మెరుగైన వైద్య సేవల నిమిత్తం వైద్యుల సలహాలుసూచనలు పొందిన వారిని గురువారం రోజు ఉదయం 9 గంటలకు ప్రత్యేక బస్సులో హాస్పిటల్ కు తరలించి ఆర్వీఎం హాస్పిటల్ నందు వారికి కావసిన అన్ని వైద్య సేవలు అందించడం జరుగుతుందని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మౌనిక,కీర్తి,రమ్య, మార్కెటింగ్ మేనేజర్ లక్ష్మణ్, ఎం.సంతోష్, ఎస్.కనకయ్య, కార్యదర్శి భాగ్య ఆశ వర్కర్ పుష్పలత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మండల కేంద్రంలో గల వసతి గృహంలో విద్యార్థులకు ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీల మెయిన్ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అల్లాదుర్గం మండల ప్రత్యేక అధికారి కరుణాకర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని కస్తూరిబా బాలికల విద్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తో పాటు ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు మంచి భోజనంతోపాటు వంటశాల గది శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. వసతి గృహాలలో నాణ్యతలేని భోజనం పెడితే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం కేజీబీవీ జూనియర్ కళాశాలను సందర్శించి నూతన భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ పంచాయితీ కార్యదర్శి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణం



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మండల పరిషత్ ఇంచార్జ్ ఎంపీడీవోగా గత మూడు సంవత్సరాలుగా సేవలందించిన కే శంకర్ కు అల్లాదుర్గం మండల ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు అమోఘమని కొనియాడారు. క్రింది స్థాయి ఉద్యోగుల పట్ల ప్రేమాభిమానాలు చూపుతూ వృత్తిపట్ల అంకితభావంతో పని చేసేవారని గుర్తు చేశారు. పనిచేసిన రోజులలో పై అధికారుల ప్రశంసలు పొందడమే కాకుండా మండలానికి మంచి పేరు తేవడం గర్వకారణం అన్నారు. ఇలాంటి అధికారి బదిలీపై వెళ్లడం చాలా బాధాకరమని అయిన ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని పేర్కొన్నారు. బదిలీపై వెళ్లిన ఇన్చార్జి ఎంపీడీవో శంకర్ మాట్లాడుతూ అల్లాదుర్గం మండలంలో మూడు సంవత్సరములు పని చేసినందుకు గర్వంగా ఉందని అందరి సహకారంతోనే ప్రజలకు మంచి సేవలు అందించామని పేర్కొన్నారు. తన తోటి ఉద్యోగుల సహకారం మరువలేనిదని కొనియాడారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుధాకర్, జూనియర్ అసిస్టెంట్ సజ్జత్ అలీ, కార్యదర్శులు మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. అల్లాదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు రేగోడు మోడల్ స్కూల్ విద్యార్థులు అల్లాదుర్గం కేజీబీవీ కళాశాల విద్యార్థులు మొత్తం 243 మంది గాను 241 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ తుకారం తెలిపారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ మండలం లో నారాయణ పూర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించిన స్వయంపరిపాలన దినోత్సవ వేడుకలు ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు గా శివరాం, ఉపాధ్యాయులుగా భరత్, వర్షాంత్, ఆదిత్య, అభిరాం, చరణ్, తేజశ్రీ, గణేశ్ లు పాల్గొనడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, ఉపాధ్యాయులు కృష్ణ సత్యనారాయణ, కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించడం జరిగింది.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రానికి చెందిన మాసుల బాలయ్య (70) బుధవారం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠా రెడ్డి తిరుపతిరెడ్డి, దృష్టికి తీసుకెళ్లడంతో మృతుని కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చల్మేటి నాగరాజు, యూత్ అధ్యక్షులు మావురం రాజు, తాడెం మల్లేశం, మాసుల శివకుమార్, మాసుల కృష్ణ,నర్సింలు పాల్గొన్నారు.

## ఎల్లాపూర్‌లో స్వయం పరిపాలనా దినోత్సవం

**ప్రజాపక్షం/పాపన్నపేట:** ప్రాథమికోన్నత పాఠశాల ఎల్లాపూర్ లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. ప్రధానో పాధ్యాయులుగా ఎముడాల సహస్ర, మండల విధ్యాధికారిగా బడ్డిగారి మనస్విని, ఉపాధ్యాయులు గా ఇట్టి కార్యక్రమంలో పాల్గన్న విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దత్తురెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్రమ్ గౌడ్, పాఠశాల చైర్మన్ రేణుక, ఉపాధ్యాయులు వరలక్ష్మి, నాగరాణి, జయవర్ధన్ సింగ్, కాంప్లెక్స్ సీఆర్పీ మహేశ్వరి పాల్గొన్నారు.

## ఎల్ఓసీతో ఆర్థికభరోసా...

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కే.పాపమ్మకు మంజూరు అయిన రూ. 2లక్షల ఎల్ఓసీని బుధవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి చేతులమీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యవసర సమయంలో ఎల్ఓసీతో ఎంతో ఆత్మస్థైర్యం కలుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచ్ అనుషఅశోక్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## డిహెచ్ పిఎస్ రాష్ట్ర సమావేశాలను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/గణపురం:** మార్చి 11, 12 ,13, తేదీల్లో వేములవాడలో నిర్వహించే దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమావేశాలను విజయవంతం చేయాలని డిహెచ్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాసపల్లి భద్రయ్య విజ్ఞప్తి చేశారు. బుధవారం గణపురం మండల కేంద్రంలో వేములవాడ మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భద్రయ్య మాట్లాడుతూ, హక్కుల సాధన కోసం డిహెచ్ పిఎస్ నిర్వహిస్తున్న రాష్ట్ర సమావేశాలకు కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశాల్లో అన్ని విషయాలపై సమగ్ర చర్చ జరగనుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కట్ల శంకరయ్య, చిలివేరు ఉదయాకర్, ఎల్కేటి సాంబయ్య, అమృత రాజేశ్వరి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 31వరకు 25శాతం రాయితీతో అనాధికార లేఔట్ల క్రమబద్ధీకరణ



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** అనాధికార లేఔట్ల క్రమబద్ధీకరణకు ఈ నెల 31 వతేది లోగా దరఖాస్తు చేసుకుంటే 25 శాతం రాయితీ లభిస్తుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో హెచ్ఎండిఏ పరిధి జిల్లాలోని మున్సిపాలిటీల అదికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడారు. అనాదికార లే అవుట్ల క్రమబద్దీకరణ కు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనుమతి లేని లే అవుట్ల క్రమ బద్దీకరణలో అనుమానాలు ఇబ్బందులు ఎదురైతే సంబందిత మున్సిపల్ కార్యాలయాల్లోని హెల్ప్ డెస్కలో సంప్రదించాలని జిల్లాలోని అర్హులైన వారందరు గడువు లోగా తమ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవాలన్నారు. గత సెప్టెంబర్ 20,24 లో ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ప్రకారం కొన్ని దరఖాస్తులు క్రమబద్దీకరణ జరిగినట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని దరఖాస్తులు క్రమబద్దీకరణ జరిగినట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులబతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందన్నారు. ఎల్ఆర్ ఎస్ ప్లాస్ రిజిస్ట్రేషన్ సమయంలో కుసుమ చెల్లించి క్రమబద్దీకరణ చేసుకోవచ్చన్నారు. ఎల్లారస్ ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి క్రమబద్దీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములు 25 శాతము మినహాయింపు ఉంటుందన్నారు. సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణిత నమూనాలో నూతన దరఖాస్తులు స్వీకరించి ఎల్ఆర్ఎస్ కోసం మునిసిఫల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్దీకరిస్తారన్నారు. ప్రతి ఒక్కరు తప్పని సరిగా తమ లే అవుట్లను క్రమబదీకరణ చేసుకోవాలన్నారు. ఈ నెల 31 వరకు ప్రభుత్వ అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25 శాతం రాయతీ పోందాలి అన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు ప్రాపర్టీ టాక్స్ వసూలు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని 12 మున్సిపాలిటీల అధికారులు బిల్లు కలెక్టర్లతో ప్రతి రోజు వారి టార్గెట్ పూర్తి చేయాలన్నారు. టార్గెట్ పూర్తి చేయని మున్సిపల్ సిబ్బందికి మెమోలు తప్పవని హెచ్చరించారు. పన్నుల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కొత్తగా ఏర్పాటు అయిన 4మున్సిపాలిటీలలో జిపి నుండి అసెస్మెంట్ కు సంబందించిన రికార్డులన్ని స్వాదీనం చేసుకోవాలన్నారు. హెచ్ఎండిఏ పరిది చెరువులు ,కుంటలు ఆన్లైన్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఆన్లైన్ ప్రక్రియకు ఐసంబందించి ప్రైమరీ తుది జాబితాను వెంటనే సమర్పించాలని అదికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్, నీటి పారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు యూ. సర్వే ల్యాండ్ రికార్డు అధికారులు తహసీల్దార్లు మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**ప్రజాపక్షం/గజ్వేల్:** వర్గల్ మండలం నాచారం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. వర్గల్ గ్రామానికి చెందిన పసుల లింగం ముదిరాజ్ (50) మంగళవారం రాత్రి ఇన్నోవా వాహనంలో తూప్రాన్ వెళ్లి వస్తుండగా, నాచారం శివారులో ఇన్నోవా వాహనం విద్యుత్ స్తంభానికి ఢీ కొట్టింది. దీంతో పసుల లింగం ముదిరాజ్ తీవ్ర గాయాలకు గురై అపస్మారక స్థితికి చేరుకోగా, 108 వాహనంలో గజ్వేల్ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్సల అనంతరం లక్ష్మక్కపల్లి ఆర్వీఎం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు పేర్కొన్నారు. కాగా మృతుని భార్య యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తుండగా, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ఆసుపత్రికి తరలించారు. మృతునికి ఓ కుమారుడు, కూతురు ఉండగా, ఈ సంఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

## తునికి నల్ల పోచమ్మ ఆలయ ఆదాయం 11 లక్షల 72 వేలు



**ప్రజాపక్షం/కౌడిపల్లి:** మండలంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయ జాతర ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలోని మడిగలు (షెటర్స్) బుధవారం ఆలయ ఈవో రంగారావు ఆధ్వర్యంలో బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో ఒకటవ షెట్టర్ ను తునికి గ్రామానికి చెందిన చిన్న నర్సా గౌడ్ 3 లక్షల 15 వేలకు దాక్కించుకున్నాడు. 2వ షేటర్. మూడు లక్షల 13 వేలకు గ్రామానికి చెందిన పెద్ద నరస గౌడ్ దక్కించుకున్నాడు. మూడవ షట్టర్ 3 లక్షల 14 వేలకు తునికి గ్రామానికి చెందిన నవీన్ గౌడ్ దక్కించుకున్నాడు. అలాగే నాలుగవ షటర్ (డబ్బా) రెండు లక్షల 30 వేల రూపాయలకు తునికి గ్రామానికి చెందిన రాణమ్మ దక్కించుకున్నారు. ఈ ఆదాయాన్ని బ్యాంకులో జమ చేయడం జరుగుతుందని ఈవో రంగారావు తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం నాలుగు షెటర్లకు సగానికి సగం ఆదాయం సమకూరింది. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి శ్రీనివాస్ ,జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గోపాల్ రెడ్డి, సాయ గౌడ్, గ్రామ పెద్దలు కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాయిలు, మహేందర్ రెడ్డి, మధు గౌడ్, ప్రవీణ్ గౌడ్, వీరేశం గౌడ్, గ్రామ ప్రముఖులు టెండర్ పటాదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎండిపోతున్న పంటలను పట్టించుకోని కాంగ్రెస్ సర్కార్



**ప్రజాపక్షం/గజ్వేల్:** సాగు చేసిన పంటలు ఎండిపోతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ధమ్మక్కపల్లి వద్ద సాగునీటి కెనాల్, పంట పొలాలను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల సాగునీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని మల్లన్న సాగర్, కొండ పోచమ్మ రిజర్వాయర్, రంగనాయక సాగర్ నిర్మాణాలు చేపట్టగా, వాటి ద్వారా పంటలకు సాగునీరు అందించాల్సిన ప్రభుత్వం పట్టించుకోకపోతుండడం సిగ్గుచేటని నిలదీశారు. అయితే వ్యవసాయ రంగానికి కేసీఆర్ పెద్దపీట వేసి అన్నదాతల జీవితాల్లో వెలుగులు నింపగా, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి అసమర్థ పాలనతో అన్నదాతలు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నెలకొన్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది ఎకరాల పంటలు ఎండిపోతున్న క్రమంలో అన్నదాతలు తో కలిసి ఆందోళన బాటపడుతుండగా, వెంటనే స్పందించి తపాస్ పల్లి నుండి సాగునీటిని విడుదల చేయని పక్షంలో రాజీవ్ రహదారి దిగ్బంధం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్, నాయకులు దుర్గయ్య, అనంతుల ప్రశాంత్, రాధాకృష్ణారెడ్డి, రాజిరెడ్డి, సంజీవరెడ్డి, రవీందర్, సురేందర్ రెడ్డి, ముస్త్యాల కనకయ్య, అహ్మద్, కురాటీ రమేష్, నరసింహా రెడ్డి, కనకయ్య, దున్న సాయిలు, నర్సయ్య, తిరుపతి, ఎలుక రాజిరెడ్డి, గొట్టే ఎల్లయ్య, వెంకటేశం,నిల వెంకటేశం, పిడిచెట్టి శ్రీనివాస్, వడ్ల రాములు, చెంది మల్లికార్జున, రాములు, అంబటి భాను, యాదగిరి, సున్నం భాస్కర్, కోడెల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## త్రిశక్తి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు



**ప్రజాపక్షం/గజ్వేల్:** మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో త్రిశక్తి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తుండగా, బుధవారం రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త తదితరులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా గ్రామ దేవతలైన శ్రీ మహంకాళి, శ్రీ నల్ల పోచమ్మ, శ్రీ పెద్దమ్మ విగ్రహాలను ప్రతిష్టిస్తుండగా, వేద పండితులు రాజశేఖర శర్మ నేతృత్వంలో గురుపూజ, గోపూజ, శాంతి పాఠము, స్థాపిత దేవత ప్రాతఃకాల పూజ, జప పారాయణం, మూలమంత్ర హవనము, స్థాపిత దేవత పూజ, పుష్ప, ఫల, ధాన్యాధివాసము, స్వప్నము, హవనము తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ముదిరాజ్ సంఘ బాధ్యులు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు వరలక్ష్మి కనకయ్య, భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, ఉప్పల మెట్టయ్య గుప్త, గుంటుకు రాజు, తుమ్మ నర్సింలు, కనకరాజు, తుమ్మ శ్రీను, రాజలింగం తదితరులు పాల్గొన్నారు. ముఖ్యంగా భగవన్నామస్మరణతోనే మానసిక ప్రశాంతత దక్కుతుందని, అలాగే గ్రామ దేవతలను పూజిస్తే అంతా మంచే జరుగుతుందని అన్నారు.కాగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో చక్కటి ఆధ్యాత్మికత వెల్లువిరిసేలా త్రిశక్తి ఆలయాలు ఏర్పాటు చేయడం మంచి పరిణామమని, ఇందుకు తమవంతు పూర్తి సహకారం ఉంటుందని వివరించారు.

## నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యనందించాలి



**ప్రజాపక్షం/గజ్వేల్:** విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ లోని బాలికల మైనారిటీ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వం పేద విద్యార్థుల అభ్యున్నతి పై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకుంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక మెనూ ఏర్పాటు చేసి అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. పేద విద్యార్థుల సంక్షేమం, విద్యపై నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని, ఇందుకు గురుకుల పాఠశాల నిర్వాహకులే బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. గురుకులాల్లో మార్పు తెచ్చేందుకే ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ విద్యార్థుల కష్టసుఖాలు తెలుసుకుంటున్నట్లు ఆమె చెప్పారు. వంటశాలను పరిశీలించి సూచనలు చేయగా, విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ముఖ్యంగా పోషక విలువలతో కూడిన వేడివేడి ఆహారం అందించాలని, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. అయితే విద్యార్థులకు ఏ ఇబ్బందులు ఎదురైనా అధికారుల దృష్టికి తేవాలని వివరించారు. మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలి

**ప్రజాపక్షం/జగదేవ్పూర్:** సిపిఎస్ విధానాన్ని రద్దు చేసిపాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుకునూరి శేఖర్ పేర్కొన్నారు. బుధవారం జగదేవ్పూర్లో విలేకరులతో మాట్లాడారు. సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగులకు జరుగుతున్న నష్టాన్ని గుర్తించి కాంగ్రెస్ పార్టీ ఇటీవల అధికారంలోకి వచ్చిన రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, చత్తీస్గడ్ రాష్ట్రాలలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించారని తెలిపారు. రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి ఈ రాష్ట్రంలో పని చేస్తున్న 1,30,000 ఉద్యోగ, ఉపాధ్యాయుల జీవితాలలో వెలుగులు నింపాలనిఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి జేశారు.

## మాజీ మంత్రి హరీష్ రావు చొరవతో పంటలకు సాగునీరు

**ప్రజాపక్షం/గజ్వేల్:**రైతులు సాగుచేసిన పంటలు ఎండిపోతుండడంతో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు చేసిన కృషి ఫలించింది. రైతుల దీనావస్థను వివరిస్తూ ఆయన ప్రభుత్వానికి లేఖ రాయడంతో మంత్రి ఉత్తంకుమార్రెడ్డి స్పందించి పంట పొలాలకు నీటిని విడుదల చేసినట్లు మాజీ జెడ్పిటిసి డాక్టర్ మల్లేశం పేర్కొన్నారు. బుధవారం ఆయన గజ్వేల్లో మీడియాతో మాట్లాడారు. గతంలో మాదిరిగానే మల్లన్న సాగర్, కొండ పోచమ్మ రిజర్వాయర్, రంగనాయక సాగర్లను నీటితో నింపి అవసరమైన మేర పంట పొలాలకు సాగునీరు అందించాలని కోరారు. ప్రాజెక్టుల నిర్మాణంపై దుష్ప్రచారం మాని తాగునీరు, సాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలని వివరించారు.